# దోడ్ల హేమంత్‌కుమార్ టూర్స్ & ట్రావెల్స్



(ప్రధానకార్యదర్శి : ఆల్ ఇండియా యాత్రా ఆర్గనైజర్స్ & పిలిగ్రిమిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఢిల్లీ)

H.O. : Shop No.NB 39, కాళేశ్వరరావుమార్కెట్ (పైభాగంలో) ఓల్డ్ బిల్డింగ్,
వస్త్రలత ఎదురుగా, విజయవాడ-520 001
website : www.dodlastoursandtravels.com

ఫోన్స్ : S.T.D. : 0866 (O) 2422727, 2424145 (R) 2562555 Cell : 94400 30939
Cell : 94945 31001, 98481 24759, 94944 78234

## "హిమాలయ పర్వతశ్రేణుల్లో విమానయానం"

## 14 రోజులు-12 క్షేత్రములు-7500 కి.మీ

లక్నో, నైమిశారణ్యం, అయోధ్య, గోరఖ్‌పూర్, లుంబిని, ఫోక్రా, మన్‌కామనాదేవి, ముక్తినాథ్, పసుపతినాథ్, వారణాశి, సారనాథ్, వ్యాసకాశి మొ॥ వాటితో..




### మార్చి, ఏప్రియల్, మే మరియు సెప్టెంబరు నెలల్లో

# నేపాల్ - ముక్తినాథ్ యాత్ర

విజయవాడ నుండి గోరఖ్‌పూర్ లేక వారణాశి వరకు పోనురాను 3వ తరగతి ఎ.సి.రైలు నందు (పూర్తి బెర్తు) 2x2 పుష్‌బ్యాక్ ఎ.సి. డీలక్స్ బస్సు, ఫోక్రానుండి జామ్‌సమ్ వరకు విమానము, జామ్‌సమ్ నుండి ముక్తినాథ్ వరకు 20 కి.మీ. జీపు, ఉదయం పూట కాఫీ, టిఫిన్, 2 పూటలా శాకాహార భోజనముతో సహా టిక్కెట్టు 1కి. రూ. **42,993/-** లు మాత్రమే. టిక్కెట్టు 1కి. రూ. **20,003/-** లు అడ్వాన్సు కట్టి రిజర్వు చేసుకొన కోర్తాము.

విజయవాడ నుండి ఢిల్లీ మీదుగా ఖాట్మాండుకు అక్కడ నుండి ఫోక్రా మీదుగా జామ్‌సమ్‌కు విమానం అక్కడ నుండి జీపులలో ముక్తినాథ్ చూసుకొని తిరిగి అదేవిధముగా వెనుకకు వచ్చు విధంగా 7 రోజుల నేపాల్-ముక్తినాథ్ యాత్ర టిక్కెట్టు 1కి.రూ. **59,994/-**లు మాత్రమే. టిక్కెట్టు 1కి రూ. **30,000/-** లు అడ్వాన్సు.

**35 మంది గ్రూపు కలవారికి కోరిన తేదీలలో యాత్ర ఏర్పాటు కలదు.**



బడా ఇమామ్ బారా - లక్నో

**1రో॥ లక్నో** ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరం. అందమైన పట్టణ సందర్శన. ఇందులో ముఖ్యమైనది బడాయిమాంబారా ... ప్రపంచ సువిశాలశాలలో యిది ఒకటి అయినప్పటికి ఈ కోట నుండి ఏ మూల నుండి అయినా చిన్న శబ్దం చేసిన ధ్వనిసైతం వినిపిస్తుంది. భారతీయ శిల్పుల నేర్పరితనం యావత్ ప్రపంచ ప్రజలను సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తుతుంది. ప్రపంచంలోనే యిది ఒక అరుదైన కట్టడము.

**1రో॥ నైమిశారణ్యం** సూతుడు శౌనకాది మహర్షులకు పురాణ గోష్ఠి జరిపిన పవిత్ర ప్రదేశము. చక్రతీర్థం, బ్రహ్మకుండ్ లలో స్నానం, పంచపాండవులు, వ్యాస మహర్షి, ఆంజనేయ స్వామి దేవాలయములు మొ॥నవి చూచుట.



చక్రతీర్థం - నైమిశారణ్యం



కనకభవన్



శ్రీరామపరివార్

**1రో॥ అయోధ్య** సరయూ నదీస్నానం, రామజన్మభూమి, కనకసీత, హనుమాన్ టెంపుల్, మొదలగునవి దర్శించుట.



ముక్తినారాయణ్ దేవాలయం

**3రో॥ ముక్తినాథ్** వైష్ణవ సాంప్రదాయక 108 దివ్య క్షేత్రాలలో అతిముఖ్యమైన క్షేత్రంగా ప్రసిద్ధిచెంది హిమపర్వత శ్రేణులలో వేంచేసి యున్న శ్రీ ముక్తినారాయణ స్వామి దర్శనం తనువు పులకరింపజేస్తుంది. 3800 మీటర్ల ఎత్తున గల ముక్తినాథ ధామం బౌద్ధులకు, హిందువులకు యిరువురుకు పవిత్ర మైన దేవాలయం పగోడా ఆకృతిలో దివ్య క్షేత్రంగా భాసిస్తున్నది. దేవాలయం వెనుక 108 జలధారలు గోముఖం నుండి స్వచ్ఛమైన, పవిత్ర ధారలుగా విలసిల్లు తున్నాయి. వేలాది మంది యాత్రికులు పవిత్ర జలకుండం, మంచు నీటితో స్నానమాచరించి దివ్యానుభుతిని



108 జలధారలు

పొందుతారు. దీని సమీపం లోనే "జ్వాలా దేవి" మందిరం నెలకొని వుంటుంది. మందిరం ప్రాంగణ సహజసిద్ధమైన వాయువు వెలువడుతూ ఆశ్చర్యాన్నీ, ఆనందానుభూతిని కలిగిస్తుంది. ముక్తినాథ్ క్షేత్రానికి ఒక విశిష్టత నెలకొని వుంది. భూమి, జలం, అగ్ని సమ్మిశ్రంగా ప్రకృతి శక్తుల సయన్వయంలో నెలకొని ఉండటం విశేషం.



అన్నపూర్ణా పర్వత శ్రేణులు

1రో॥ **పోక్రా** హిమపర్వత శ్రేణులందుగల ఫోక్రా నగరం లోని గుప్తేశ్వర్ మహదేవ్ కేవ్స్, వాటర్ ఫాల్స్, ఫేవాలేక్, దేవీస్ ఫాల్స్ మొ॥వి చూచుట. ఇచ్చట నుండి ముక్తినారాయణుని దర్శించుటకు వెళ్ళుట.


వారాహి దేవాలయం - ఫోక్రా

మనోకామనాదేవి మందిరం



1రో॥ **మన్‌కామనాదేవి** మనసులోని కోర్కెలను తీర్చేతల్లిగా ప్రసిద్ధి చెందిన మహాశక్తి ఈ అమ్మవారు ఖాట్మండు-పోక్రా త్రోవలో అటు త్రిశూలి, ఇటు మర్స్యాంగడి నదీ తీరంలోగల పట్టణ సమీపంలో 1302 అడుగుల ఎత్తులో దేదీప్యమానంగా వెలుగొందు చున్నది. ఈ అమ్మ వారి దర్శనానికి కేబుల్‌కారు ఏర్పాటు చేయబడినది. మానవుని దీర్ఘకాలపు కోరిక ఏదైనా తప్పక నెరవేరునని భక్తుల గట్టి విశ్వాసం

పంచముఖేశ్వర పశుపతినాధ్ దేవాలయం - ఖాట్మాండు



2రో॥ **ఖాట్మండు** నేపాల్ రాజధాని ఖాట్మండు లోని దర్శన స్థలాలు. పంచముఖేశ్వర పసుపతి నాధ్, బుడా నీలకంఠ్ (జల్‌నారాయణ్) స్వయంభూనాధ్ మొ॥ ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యముగా విరాజిల్లుతున్న రాజధాని నగర సుందర దృశ్యాలు తిలకించుట.


బుద్ధుని జన్మస్థలం - లుంబిని

1రో॥ **గోరఖ్‌పూర్** ప్రసిద్ధమైన గోరఖ్‌నాథ్ మందిరం దర్శించుట.

**లుంబిని** అవతార పురుషుడు, అహింసా మూర్తి అయిన బుద్ధ భగవానుని జన్మస్థానమైన లుంబిని వనంలో బుద్ధమూర్తి దేవాలయం దర్శించుట.

గోరఖ్‌నాధ్ మందిర్



3రో॥ **వారణాశి** కాశీ గంగానది స్నానం. వారణాస్యంచ విశ్వేశం, జ్యోతిర్లింగంగా విరాజిల్లుతున్న విశ్వేశ్వరస్వామిని అభిషేకించి తరించుట. పితృ దేవతలకు పిండప్రదానాలు. దశ,షోడశ, శతాధిక దానాలు, కాశీలో కొస్తంత దానమిచ్చిన కొండంత ఫల మిచ్చునని ప్రతీతి. విశ్వేశ్వర, అన్నపూర్ణ, విశాలాక్షి, కాలభైరవ, తులసీదాస మానస మందిరం, 64 ఘట్టాలలో బోటుషికారు, బెనారస్ యూనివర్శిటీ, బిర్లా మందిరం, వ్యాసకాశి, సారనాథ్ చూచుట.


కాశీవిశ్వేశ్వర లింగం

వారణాశి - ఘాట్‌లు